TELUGU NEWS TIMES

# తెలుగు న్యూస్ టైమ్స్

జాతీయ దిన పత్రిక

J.M.Nayudu
Cell: 91 9840066999
SCCI
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony,
Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

సంపుటి : 3 | సంచిక : 223 | సోమవారం 2 నవంబరు 2024 | పేజీలు : 4 | వెల రూ. 3 | ఎడిటర్ : సిహెచ్. ముకుంద రావు | 9043514736, 9840467131 | online E-paper

# కులాల నామినేటెడ్!





- పదవుల పంపిణీలో సామాజిక సమీకరణాలే..
- వైసీపీ అనుసరించిన విధానమే
- పార్టీ కోసం కష్టపడిన వారికి మొండిచేయి
- కూటమి పదవుల పందేరంలో వి'చిత్రం'

**అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఆరు నెలలు కావస్తోంది. రెండవ విడతగా భారీగా నామినేటెడ్ పదవుల పంపిణీని చేపట్టింది. ఇద్దరు ప్రభుత్వ సలహాదారులు సహా మొత్తం 59 పోస్టులకు ఇటీవల నియామకాలు జరిపింది. ఇప్పటికే తొలి విడతలో 20 మందికి వివిధ పోస్టులు కట్టబెట్టింది. వాస్తవానికి ప్రభుత్వంలోకొచ్చిన పాలక పార్టీ తొలుత చేసేది నామినేటెడ్ పదవుల భర్తీయే. సహజంగానే అధికార పార్టీలో ఆశావహులు భారీగా ఉంటారు. టీడీపీ-జనసేన-బీజేపీల 'కూటమి సర్కారు కనుక.. మూడు పార్టీల నుంచీ పదవులను ఆశించే వారి సంఖ్య భారీగానే ఉంది. సమర్థత, త్యాగాలు, కూటమి అధికారంలోకొచ్చేందుకు చేసిన కృషిని పరిగననణలోకి తీసుకొని విస్తృత కసరత్తు అనంతరం పదవులకు ఎంపిక చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారు. పదవులు పొందిన వారి జాబితాలను ఆసాంతం పరిశీలిస్తే అదంతా ఒత్తిదే అని తేలుతోంది. కేవలం కులాలు, ఉప కులాలను మాత్రమే బేరీజు వేసినట్లు స్పష్టమవుతోంది. నామినేటెడ్ పదవుల జాతరకు గతంలో వైసీపీ అనుసరించిన విధానాన్నే టీడీపీ కూడా అనుసరిస్తోందని తెలుస్తోంది.**

### నాడు వైసీపీ.. నేడు టీడీపీ.. అదే ధోరణి

కూటమి ప్రభుత్వం రెండవ విడత ప్రకటించిన నామినేటెడ్ పదవుల చిట్టాలో ప్రముఖంగా ప్రస్తావించిన పేరు ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే అంశంపై ప్రభుత్వానికి సలహాదారుగా ఆయన్ని నియమించారు. కేబినెట్ హోదా కల్పించారు. ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పే వ్యక్తి విద్యార్థులకు నైతిక విలువలు బోధించడమేంటో అర్థం కాలేదు. ఇలాంటి పదవులకు విద్యావేత్తలనో, రాష్ట్రపతి నుంచి అవార్డులు పొందిన ఉత్తమ ఉపాధ్యాయులనో, విద్యారంగంలోని నిపుణులనో నియమించడం చూస్తుంటాం. విద్యార్థులకు కావాల్సింది శాస్త్రీయ దృక్పథం తప్ప పుక్కిటి పురాణాలు కాదు. చాగంటి బోధించేది సనాతన ధర్మమేమో? కేంద్ర ప్రభుత్వం దేశంపై రుద్దిన జాతీయ విద్యా విధానం యావత్తూ కార్పొరేటీకరణ-కాషాయీకరణల మయం. ఆ విధానాన్ని గతంలో వైసీపీ.. నేడు టీడీపీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నాయి. విద్యార్థుల మెదళ్లను విద్వేషాలతో మోదీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ పరివారం నింపుతుండగా.. అందుకు కొనసాగింపు అన్నట్లు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చాగంటిని సలహాదారుగా వేసినట్లు భావించాలి. ఆయన నియామకం వెనుక బీజేపీ ఒత్తిడి ఉండే ఉంటుంది. గతంలో టీడీపీ హయాంలో ఖర్చు లేని ప్రకృతి వ్యవసాయం అంటూ సుభాష్ పాలేకర్‌ను ప్రభుత్వ సలహాదారుగా వేశారు. ఆయన యూనివర్శిటీలు దండగ.. సైన్స్, శాస్త్రవేత్తలు, పరిశోధనలు శుద్ధ దండగన్నారు. ఆవు విసర్జితాలతో సేద్యం చేయమన్నారు.

### శ్రేణులకు పునరావాస కేంద్రాలా?

ఎవరు ప్రభుత్వంలో ఉన్నా నామినేట్ పోస్టులు అధికార పార్టీ నేతలు, కార్యకర్తలకు పునరావాస కేంద్రాలుగానే ఉంటున్నాయి. ఎంఎల్ఎ, ఎంపీ టిక్కెట్లు రాని వారిని బుజ్జగించేందుకు నామినేటెడ్ పదవులను వాడుకుంటున్నారు. చంద్రబాబు చెప్పిందదే. సరైన వ్యక్తికి సరైన చోట టిక్కెట్ అనే విధానాన్ని ఎన్నికల్లో పాటించాం, అక్కడ - తరువాయి 2లో

## డీఎంకే పాలనలో ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొన్నాం!



**విల్లివాకం న్యూస్:** అన్నాడీఎంకే పాలనలో చెన్నై ప్రజలు నిద్ర పోగొట్టుకున్నారని, నేడు ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని రాత్రికి రాత్రే సాధారణ స్థితికి చేరుకున్నది డీఎంకే పాలనలో అని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ అన్నారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ విడుదల చేసిన ఎక్స్ సైట్ నివేదికలో ఇలా పేర్కొన్నారు. మన ద్రావిడ మోడల్ పాలనలో ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని రాత్రికి రాత్రే సాధారణ స్థితికి తీసుకువచ్చాము అన్నారు. సాధారణ పరిస్థితులు నెలకొని ఉన్న ప్రాంతాలను సందర్శించి ప్రజల ప్రేమాభిమానాలను అందుకొని విల్లుపురం - తిండివనం ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని సరిదిద్దేందుకు రంగంలోకి దిగిన ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సహా మంత్రులతో కలిసి పరిశీలనలో నిమగ్నమయ్యారు.

## తుఫాను బాధిత ప్రజలకు ఉదయనిధి సహాయకాలు



**అన్నానగర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంజల్ తుపాను కారణంగా చెన్నై సహా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. ఆదివారం మామల్లపురం-మరక్కాణం మధ్య తీరం దాటిన తుపాను తీవ్ర అల్పపీడనంగా మారింది. తుపాను కారణంగా పుదుచ్చేరి, మామల్లపురం తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో అక్కడ నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంలో, మామల్లపురంకు ప్రత్యక్షంగా వెళ్లిన ఉప ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ వర్షంతో నష్ట పోయిన ప్రజలకు సహాయం అందించారు.దీని ప్రకారం, మామల్లపురం కోవలం రోడ్డులోని ముత్తమిల్ హాల్‌లో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ 120 తుఫాను బాధిత 65 ఇరుల కుటుంబాలను స్వయంగా పరామర్శించారు. వారికి ఆహారం, అన్నం, చాప, బెడ్‌షీట్, పాలు, బ్రెడ్ అందించారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి వాయలూర్ ఈస్ట్ కోస్ట్ రోడ్ ప్రాంతానికి వెళ్లి విల్లుపురం జిల్లాలోని మైయిలం వెళ్లారు. అక్కడ తుఫాను, వర్షం కారణంగా నష్టపోయిన ప్రజలకు ఉదయనిధి స్టాలిన్ సహాయాన్ని అందించారు.

## తమిళనాడు, పుదుచ్చేరి 10 జిల్లాల్లో పాఠశాలలకు సెలవు

3లో



## నేడు నాగూరు దర్గా కందూరి ఉత్సవాలు ప్రారంభం

**విల్లివాకం న్యూస్:** నాగై జిల్లా నాగూర్‌లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన స్వామి దర్గా ఉంది. ఈ దర్గాను దర్శించుకునేందుకు బయటి జిల్లాలు, బయట రాష్ట్రాలు, విదేశాల నుంచి వేలాది మంది భక్తులు వస్తుంటారు. మత సామరస్యానికి ఉదాహరణగా నిలిచే ఈ దర్గాలో ప్రతి సంవత్సరం పెద్ద కందూరి ఉత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. దీని ప్రకారం ఈ ఏడాది 468వ గ్రాండ్ గండూరి ఉత్సవాలు నేడు (సోమవారం) ధ్వజారోహణంతో ప్రారంభం కానున్నాయి. 11న (బుధవారం) ఉత్సవాల్లో ప్రధాన ఘట్టం చందనం ఊరేగింపు. మరుసటి రోజు (12వ తేదీ) తెల్లవారుజామున మహాదేవుని సమాధికి చందనం పూసే కార్యక్రమం ఉంటుంది. కందూరి ఉత్సవాల ఏర్పాట్లను దర్గా ప్రధాన ట్రస్టీ మహమ్మద్ ఖాజీ హుస్సైన్ సాహిబ్, ధర్మకర్తల మండలి చేస్తున్నారు.

## యువ న్యాయవాదులకు భవిష్యత్తును సృష్టించాలి!

-వివరాలు 2వ పేజీలో

## ఊటీ మౌంటైన్ రైలు సర్వీసు రద్దు



**విల్లివాకం న్యూస్:** మెట్టుపాళయం-ఊటీ మధ్య మౌంటైన్ రైలు నడుస్తోంది. ఈ రైలు మెట్టుపాళయంలో ఉదయం 7.10 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు ఊటీకి చేరుకుంటుంది. ఈ రైలులో ప్రతి రోజూ పెద్ద సంఖ్యలో దేశ, విదేశీ పర్యాట కులు ప్రయాణిస్తుంటారు. ఈ పరిస్థితిలో కోయంబత్తూరు, నీలగిరి జిల్లాలకు సోమ వారం భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ముందుజాగ్రత్త చర్యగా నేటి నుంచి 4వ తేదీ వరకు 3 రోజుల పాటు కొండ రైలు సర్వీసును రద్దు చేస్తున్నట్లు రైల్వే యంత్రాంగం ప్రకటించింది.

# యువ న్యాయవాదులకు భవిష్యత్తును సృష్టించాలి!






**విల్లివాకం న్యూస్:** సీనియర్ న్యాయవాదులు యువ న్యాయవాదులకు భవిష్యత్తును సృష్టించాలని తిరుచ్చి సిటీ బార్ అసోసియేషన్ కార్యక్రమంలో జస్టిస్ క్రిస్టోఫర్ తిలక్ తెలిపారు. తిరుచ్చి సిటీ బార్ అసోసియేషన్ వార్షికోత్సవం ఎస్ఆర్ఎం హోటల్‌లో జరిగింది. నగర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్బుజగన్ స్వాగతోప న్యాసం చేశారు. కోశాధికారి సద్గురునాథన్, ఉపాధ్యక్షులు ముత్తుమారి, త్యాగసుందరం అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథులుగా జిల్లా ప్రధాన జడ్జి క్రిస్టోఫర్ తిలక్, ప్రిన్సిపల్ స్పెషల్ జిల్లా జడ్జి నందిని రెండవ ప్రత్యేక జిల్లా జడ్జి జైసింగ్, రెండవ అదనపు జిల్లా జడ్జి శరవణన్, న్యాయమూర్తులు మాట్లాడారు. జిల్లా జడ్జి క్రిస్టోఫర్ తిలక్ మాట్లాడుతూ న్యాయవాదులు సమాజానికి మార్గదర్శకులు. న్యాయ విద్య ప్రారంభం కాకముందే న్యాయ వాదులు ఈ సమాజానికి మార్గదర్శకులు. స్వాతంత్ర్య సమర యోధులకు న్యాయవాదులు మార్గదర్శ కులు. స్వాతంత్ర్యా నంతరం ఈ సమాజ నిర్మాణా నికి రాజ్యాంగాన్ని రూపొందించిన వారు కూడా న్యాయవాదులు. అందుకే లాయర్లను సొసైటీ ఇంజనీర్లు అంటారు. న్యాయవాది విలువైన ఆస్తి. ఈరోజు కోసం యువ న్యాయవాదులు అనేక సమస్యలు, సామాజిక-ఆర్థిక వాతావరణం మధ్య ఈ వృత్తికి వస్తున్నారని, సీనియర్ న్యాయవాదులు వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించి వారికి భవిష్యత్తును కల్పించాలన్నారు. మహిళా న్యాయవాదులకు పని ప్రదేశాల్లో సురక్షితమైన అనుభూతిని కల్పించాలి. లాయర్లు తప్పనిసరిగా తమ వాహనాలకు బీమా, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి మరియు హెల్మెట్ ధరించాలి. ఈ విధంగా ఆయన మాట్లాడారు. తమిళనాడు పాండిచ్చేరి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. పన్నీర్ సెల్వం తమిళనాడు పాండిచ్చేరి బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేంద్ర కుమార్, తిరుచిరాపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలసుబ్రమణియన్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు సుదర్శన్, క్రిమినల్ బార్ అసోసియేషన్ సెక్రటరీ పివి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. మరియు న్యాయమూర్తులు నందిని, జైసింగ్, శరవణన్, జాక్ పన్నీర్ సెల్వం, బార్ కౌన్సిల్ రాజేంద్ర కుమార్, సంఘం అధ్యక్షుడు అన్బుజగన్, ఉపాధ్యక్షులు ముత్తుమారి త్యాగసుందరం, తిరుచ్చి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, కార్యవర్గ సభ్యుడు సుదర్శన్ తదితరులున్నారు.

# పవన్ దారెటు!?

- జాతీయ స్థాయి రాజకీయాల వైపు చూపు
- బీజేపీ ప్రణాళిక కూడా అదే..
- తరచూ ఢిల్లీ పర్యటనలు




**అమరావతి:** పవన్ దారెటు.. రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటారా? లేక జాతీయ రాజకీయాలవైపు చూస్తారా? ఇప్పుడు కూటమి వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. వాస్తవానికి గత ఎన్నికల ముందు నుంచే జనసేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను బీజేపీ పెద్దలు కేంద్రంలోకి రావాలనే కోరుతున్నారు. పవన్ కల్యాణ్ మాత్రం తొలుత రాష్ట్ర రాజకీయాల్లో తాను ఏమిటో నిరూపించుకోవాలని భావించారు. అందుకే ఎమ్మెల్యేగానే పోటీ చేశారు. ఇటీవలి కాలంలో ఆయనకు వస్తున్న జాతీయ స్థాయి ఫోకస్ కారణంగా.. ఇప్పుడు మరోసారి బీజేపీ నాయకత్వం జాతీయ రాజకీయల వైపు పవన్ రావాలని ఒత్తిడి చేస్తున్నట్లుగా ప్రచారం నడుస్తోంది.

**సనాతన బాట... హిందుత్వ నినాదం :** తిరుమలలో లడ్డూ కల్తీ వ్యవహారం తర్వాత పవన్ కల్యాణ్ అనూహ్యంగా సనాతన ధర్మ పరిరక్షణ బాట ఎంచుకున్నారు. వారాహి సనాతన ధర్మ పరిరక్షణ డిక్లరేషన్ ప్రకటించారు. ఉదయనిధి వ్యాఖ్యలను ఖండించి తమిళనాడులోనూ హైలెట్ అయ్యారు. మహారాష్ట్ర ప్రచారంలోనూ హిందూత్వ వాదాన్ని వినిపించారు. జాతీయ మీడియాలో పవన్ కల్యాణ్‌కు ఇప్పుడు ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది. బీజేపీ లైన్‌లో గట్టిగా హిందూత్వ వాదం వినిపించే కూటమి పార్టీ నాయకుడిగా ఆయనకు వచ్చిన పేరు జాతీయ స్థాయిలో ఫోకస్ తెచ్చి పెట్టింది.

**ఢిల్లీలో బిజీబిజీ :** డిప్యూటీ సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత నాలుగు రోజుల పాటు ఢిల్లీలో పవన్ కల్యాణ్ ఎప్పుడూ గడపలేదు. ఈసారి మాత్రం.. నాలుగు రోజుల పాటు అక్కడే ఉండి కేంద్ర మంత్రులతో పాటు ప్రధానితోనూ మాట్లాడారు. బీజేపీ పెద్దలతోనూ చర్చలు జరిపారు. ఎంపీలకు విందు ఇచ్చారు. జాతీయ మీడియాకూ ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఈ టూర్ వెనుక కచ్చితంగా ఏదో అంతర్గత ఎజెండా ఉందన్న అభిప్రాయం వినిపించకమానదు. ఎన్డీఏ కూటమి తరపున దక్షిణాది హిందూత్వ నినాదంతో పవన్ కల్యాణ్‌ను ఫోకస్ చేయాలన్న ఉద్దేశంతో బీజేపీ ఉందని.. ఈ దిశగా ఆయనను ఒప్పించేందుకు కసరత్తులు చేస్తోందని తెలుస్తోంది.

**త్వరలో కీలక బాధ్యతలు..** పవన్ కల్యాణ్‌కు వచ్చిన ప్రత్యేకమైన ఇమేజ్ ఇప్పుడు బీజేపీకి, ఎన్డీఏ కూటమికి ఇతర రాష్ట్రాల్లో కూడా అవసరమని భావిస్తున్నారు. ఆయనతో ఢిల్లీలో ప్రచారం చేయించుకుంటారని అంటున్నారు. ఇప్పుడు తమిళనాడులో కూడా ఆయన హాట్ టాపిక్. అందుకే పవన్ కల్యాణ్ ఆరు నెలల్లో కేంద్రంలో భాగం అవుతారన్న ప్రచారం జరుగుతోంది. వచ్చే కొన్ని రోజుల్లో కీలక పరిణామాలు చోటు చేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

# చారిత్రాత్మకంగా 2026 ఎన్నికలు



**అన్నానగర్ న్యూస్:** లండన్‌లో 3 నెలల కోర్సు ముగించుకుని చెన్నై వచ్చిన తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలైకి పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై చెన్నై విమానాశ్రయంలో మీడియాతో సమావేశమై ఇంటర్వ్యూ ఇచ్చారు. అప్పుడు ఆయన మాట్లాడుతూ.... నన్ను లండన్‌లో చదువుకునేందుకు అనుమతించినందుకు బీజేపీకి కృతజ్ఞతలు. భారతదేశం పట్ల పండితులకున్న గౌరవం లండన్‌లో ప్రస్ఫుటమైంది.రాజకీయాల్లోకి వచ్చిన సుప్రీం స్టార్ విజయ్‌కి స్వాగతం.తవేక నాయకుడు విజయ్ తన అభిప్రాయాలను ప్రజల ముందు ఉంచినప్పుడు, మేము కూడా వ్యాఖ్యానిస్తాము. ప్రశ్నించే సమయంలో కచ్చితంగా విజయ్‌ని ప్రశ్నిస్తాం.విజయ్ సిద్ధాంతాలు ద్రావిడ పార్టీల మాదిరిగానే ఉన్నాయి. తవేక కాన్ఫరెన్స్ తర్వాత విజయ్ ఎన్నిసార్లు బయటకు వచ్చాడు? సెంథిల్ బాలాజీని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ సంబరాలు చేసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. జైలు నుంచి బయటకు వచ్చిన సెంథిల్ బాలాజీని అమర వీరుడిగా జరుపుకోవాలా? ఉపముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఉదయనిధి బాగా పనిచేస్తే తప్పకుండా అభినందిస్తాం. 2026 ఎన్నికలు ఖచ్చితంగా చారిత్రాత్మకమైన ఎన్నికలు అవుతాయి. తమిళనాడు బీజేపీలో గత 3 నెలల్లో చాలా పని జరిగిందని పేర్కొన్నారు.

# కులాల 'నామినేటెడ్'!

(మొదటి పేజీ తరువాయి)

పదవులు దక్కని వారికి నామినేటెడ్ పోస్టు లిచ్చి సంతృప్తి పరుస్తున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరింత మందికి పదవు లిస్తామని ఆశ పెట్టారు. కొన్ని కార్పొరేషన్లను చూస్తుంటే మరీ జాలి కలగకమానదు. కార్యాలయం, కనీసం కూర్చోడానికి కుర్చీ, అటెండర్ సైతం లేనివి ఉన్నాయి. రూపాయి లేకుండా ఆయా సంస్థలు ఏం చేయగలుగుతాయి? ఆయా తరగతులకు ఏం ఆర్థిక లబ్ధి చేకూరుస్తాయి? నిధుల్లేకుండా సామాజిక న్యాయం సాధ్యమేనా? కేవలం కొంత మందికి పదవులిచ్చి చేతులు దులుపుకొంటే ఆయా తరగతుల జనం మొత్తానికీ న్యాయం జరుగుతుందా? తరగతుల వారీగా ఎన్ని కార్పొరేషన్లు ఏర్పరిచినా ప్రభు త్వానికి చిత్తశుద్ధి లేకపోతే ఆయా తరగతుల జనం పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుంటుంది. కూటమి తొలి బడ్జెట్‌లో కార్పొరేషన్లకు నిధులేమీ లేవు. గత ప్రభుత్వం చూపిన దారిలోనే నేట ప్రభుత్వమూ నడుస్తోంది.

# అన్నామలై యూనివర్సిటీలో పరీక్షలు వాయిదా




**విల్లివాకం న్యూస్:** ఫెమ్ జాల్ తుపాను ప్రభావంతో చెన్నై, పుదుచ్చేరిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తీరం వెంబడి తుపాను బలహీనపడింది. అయితే, లోపలి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని సమాచారం. భారీ వర్షాలు, వరదల కారణంగా కడలూరు జిల్లా చిదంబరంలో ఉన్న అన్నామలై యూనివర్సిటీలో పరీక్షలు వాయిదా పడ్డాయి. అన్నామలై యూనివర్సిటీలోని సభ్య కాలేజీల్లో జరగాల్సిన పరీక్షలు కూడా వాయిదా పడ్డాయి. పరీక్షకు సంబంధించిన ప్రత్యామ్నాయ తేదీ తర్వాత ప్రకటించబడుతుంది. ఈ విషయాన్ని అన్నామలై యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రకటించారు. కళ్లకురిచ్చి, మైలాడుతురై, కడలూరు, విల్లుపురం సభ్య కళాశాలల్లో జరగాల్సిన పరీక్షలు కూడా వాయిదా పడ్డాయి. నవంబర్ 27, 29 తేదీల్లో జరగాల్సిన పరీక్షలు వాయిదా పడ్డాయి.

## విల్లుపురంలో తుపాను నష్టాలను పరిశీలించిన ఎడప్పాడి పళనిస్వామి

**గిండీ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన ఫంచల్ తుపానుతో మామల్లపురం-పుదుచ్చేరి తీర ప్రాంతంలో భారీ వర్షాలు కురిశాయి. విల్లుపురం సహా పలు జిల్లాల్లో పంటలు, నివాసాలు ముంపునకు గురయ్యాయి. తుపాను ప్రభావిత ప్రాంతాలను అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి స్వయంగా సందర్శించి రైతులను ఓదార్చారు. సహాయ సామాగ్రి పంపిణీ చేసి, పంట నష్టాలను సమీక్షించారు.



# పళనిలో అయ్యప్ప భక్తుల కోలాహలం



**గిండి న్యూస్:** మురుగన్ 3వ నివాసమైన పళనిని తమిళనాడు నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి కూడా అనేక మంది భక్తులు వస్తుంటారు. ఏడాది పొడవునా ఉత్సవాలు జరిగే పళనికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. ముఖ్యంగా సెలవు దినాల్లో చుట్టు పక్కల ప్రాంతాలు, బయటి జిల్లాలు, కేరళ నుంచి భక్తులు వస్తుంటా రు. ఆదివారం సెలవు దినం కావడంతో అయ్యప్ప భక్తులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా పలువురు తరలిరావడంతో రద్దీ పెరిగింది. రోప్‌కార్ స్టేషన్, ఎలక్ట్రిక్ ట్రాక్షన్ స్టేషన్, ఆదివారం, గిరివీధి, పత్తిపాటి, యానిపాటి తదితర ప్రాంతాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కొండ గుడి వద్ద సుదీర్ఘ క్యూలో వేచి ఉండి స్వామి దర్శనం చేసుకున్నారు. అదేవిధంగా అన్నదానం, తలనీలాల వద్ద క్యూలైన్లలో వేచి ఉండి తలనీలాలు సమర్పించారు. భక్తుల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. పోలీసులు మరమ్మతులు చేశారు. అయ్యప్ప భక్తులు తమ వాహనాలను పార్కింగ్ చేసేందుకు స్థలం సరిపోకపోవడంతో రోడ్డుపైనే పార్క్ చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ జామ్ అయింది. దీన్ని అరికట్టేందుకు కొడైకెనాల్‌కు వెళ్లే రహదారిలో తాత్కాలిక పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు.

# తమిళనాడు, పుదుచ్చేరి 10 జిల్లాల్లో పాఠశాలలకు సెలవు



**అన్నానగర్ న్యూస్:** ఫెంచల్ తుపాను పుదుచ్చేరి సమీపంలోని మామల్లపురం-మరక్కనం మధ్య తీరం దాటింది. తీరం దాటి తీవ్ర అల్పపీడనంగా మారిన ఈ తుపాను, రానున్న 12 గంటల్లో మరింత బలహీనపడి అల్పపీడన ప్రాంతంగా మారుతుందని చెన్నై వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తుపాను ప్రభావంతో పుదుచ్చేరి, విల్లుపురం, తిరువణ్ణామలై, కడలూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా పుదుచ్చేరి మరియు విల్లుపురం జిల్లాల్లోని పాఠశాలలు, కళాశాలలకు రేపు సెలవు ప్రకటించారు. అదేవిధంగా, తిరువణ్ణామలై, కడలూరు, కృష్ణగిరి, కళ్లకురిచ్చి జిల్లాల్లో కూడా పాఠశాలలు, కళాశాలలకు రేపు సెలవు ప్రకటించారు. తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. మొత్తంగా, తమిళనాడులో 10 ప్రధాన జిల్లాలు వర్షానికి నడిచే గుండ్రంగా మారాయి. ప్రజలు అత్యవసర పనుల తప్ప ఇళ్లలోనే ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొత్తపట్నం బీచ్‌ను సందర్శించిన ఏపీ టూరిజం చైర్మన్

**కొత్తపట్నం:** ఆంధ్రప్రదేశ్ తూర్పు తీర ప్రాంతంలోని ముఖ్యమైన పర్యాటక కేంద్రాలలో ఒకటైన కొత్తపట్నం బీచ్‌లోని ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) సీ బీచ్ రిసార్ట్స్‌ను ఈరోజు కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ సందర్శించారు. ప్రస్తుతం O/M (ఆపరేట్/మెయింటైన్) పద్ధతిలో నిర్వహించ బడుతున్న ఈ రిసార్ట్స్ ను పరిశీలించిన అనంతరం పర్యాటక అభివృద్ధి కోసం పలు కీలక సూచనలు చేశారు.

డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ, "కొత్తపట్నం బీచ్ ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలోని అద్భుతమైన పర్యాటక ప్రదేశాలలో ఒకటిగా నిలుస్తోంది. దీన్ని భవిష్యత్తులో మరింత ఆధునీకరించేందుకు మరియు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. రిసార్ట్స్‌లో గదుల సంఖ్యను పెంచడం, రోడ్లను మెరుగుపరచడం, పరిశుభ్రతను కాపాడటం, పర్యాటకులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం వంటి అంశాలు ప్రాధాన్యత పొందాలి" అని అన్నారు.

**సదుపాయాల విస్తరణ:** గదుల సంఖ్యను పెంచి, పర్యాటకుల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి తేవడం.

**మౌలిక సదుపాయాల అభివృద్ధి:** రోడ్ల నిర్వహణ, రిసార్ట్స్ పరిసరాల పరిశుభ్రతను పెంచడం.

పర్యాటక అనుభవం మెరుగుపరచడం: సిబ్బందికి మర్యాదపూర్వక శిక్షణ ఇవ్వడం ద్వారా సేవా ప్రమాణాలు పెంపొందించడం. ఈ తనిఖీలో



డాక్టర్ నూకసాని బాలాజీతో పాటు ఏపీటీడీసీ సిబ్బంది పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో కొత్తపట్నం బీచ్ మరింత మంది పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

**కొత్తపట్నం బీచ్ విశిష్టత:** కొత్తపట్నం బీచ్ ప్రకృతి అందాలతో పాటు ప్రశాంతమైన వాతావరణం, పర్యాటకులకు విహారయాత్రలకు అనువైన స్థలంగా పేరు పొందుతోంది. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి, ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో ప్రత్యేక స్థానంలో నిలిపేందుకు ఏపీటీడీసీ యత్నిస్తోంది.

# సైబర్ సవాళ్లను.. డబుల్ 'ఏఐ'తో ఎదుర్కోండి: ప్రధాని మోదీ

**ఢిల్లీ:** డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు, కృత్రిమ మేధ ఆధారిత డీప్‌ఫేక్‌ను దుర్వినియోగం చేయడం వంటివాటిపై ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీటి కారణంగా ఎదురవుతున్న సవాళ్లను డబుల్ ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆస్పిరేషనల్ ఇండియా)ని ఉపయోగించడం ద్వారా అధిగమించాలని పోలీసులకు పిలుపునిచ్చారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నిర్వహించిన 59వ అఖిల భారత డీజీపీ/ఐజీల సమావేశం ముగింపు సందర్భంగా ప్రధాని ప్రసంగించారు. అర్బన్ పోలీసింగ్‌లో తీసుకున్న చర్యలను ప్రశంసిస్తూ.. దేశంలోని 100 నగరాల్లో వాటిని అమలు చేయాలని సూచించారు.

పోలీసు సిబ్బందిపై పనిభారాన్ని తగ్గించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. పోలీసింగ్ విషయంలో 'స్మార్ట్'కు సరికొత్త నిర్వచనమిస్తూ.. వ్యూహాత్మక వైఖరి, నిశిత పరిశీలన, పరిస్థితులకు తగ్గట్టు మారడం, విశ్వసనీయత, పారదర్శకతలను అలవర్చుకోవాలని సూచించారు. భద్రతా సవాళ్లపై విస్తృత చర్చలు జరిగాయని, వాటిని కట్టడి చేసేందుకు అమలు చేయాల్సిన ప్రతివ్యూహాలపై ప్రధాని మోదీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఓ అధికారిక ప్రకటన వెలువడింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ తదితరులతోపాటు దాదాపు 1000 మంది ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కెనడాలో లక్షలాది వీసాలకు ముగియనున్న గడువు

కెనడాకు పెరుగుతున్న వలసలను కట్టడి చేసేందుకు జస్టిన్ ట్రూడో ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కీలక విషయం వెల్లడైంది. వచ్చే ఏడాది చివరి నాటికి లక్షలాది మంది వలసదారుల తాత్కాలిక పర్మిట్‌ల గడువు ముగియనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వీరిలో అనేక మంది స్వచ్ఛందంగా దేశం వీడతారని అంచనా వేస్తున్నామని కెనడా ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ తెలిపారు.

సెప్టెంబర్ 2024- డిసెంబర్ 2025 మధ్య కాలంలో దాదాపు 4.9 మిలియన్ల తాత్కాలిక వీసాదారుల గడువు ముగియనుందని కెనడా ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఇదే విషయాన్ని కామన్స్ ఇమిగ్రేషన్ కమిటీ ముందు కన్జర్వేటివ్ ఎంపీ టామ్ మియాక్ ప్రస్తావించారు. దేశం నుంచి వెళ్లిపోయే వారి విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటోందని ఆయన ప్రశ్నించారు. ఇందులో 7.66 లక్షల స్టడీ పర్మిట్ల గడువు డిసెంబర్ 2025 నాటికి ముగిసిపోతుందని, వారందరినీ కెనడియన్ బార్డర్ సర్వీసెస్ ఏజెన్సీ




ట్రాక్ చేస్తుందా? అని అడిగారు.

దీనిపై మంత్రి మిల్లర్ బదులిస్తూ.. దేశాన్ని వీడేందుకు అనేక మార్గాలు ఉన్నాయని, ఇందులో ఎక్కువ మంది స్వచ్ఛందంగానే వెళ్లిపోతారని అంచనా వేస్తున్నామని చెప్పారు. అయితే, తాత్కాలిక వీసాదారులందరూ దేశాన్ని వీడిపోవాల్సిన అవసరం లేదని, అందులో కొందరు రెన్యూవల్స్ లేదా పోస్టుగ్రాడ్యుయేట్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. వాటి గడువు తొమ్మిది నెలల నుంచి మూడేళ్లు ఉంటుందన్నారు. గడువు తీరినా ఇక్కడే ఉండిపోయే వారిపై చట్టపరమైన చర్యలకు సంబంధించిన అంశాన్ని సీబీఎస్ఏ పర్యవేక్షిస్తుందన్నారు.





# దంచికొట్టిన వాన..



**తెలుగు న్యూస్ టైమ్స్** : చెన్నై నగరంపై గాలులు ప్రభావం, వర్షం తీవ్రత రెండూ తీవ్రంగా కనిపించాయి. దీంతో చాలా ప్రాంతాల్లో వరదనీరు ముంచెత్తింది. అధికారుల అంచనాల ప్రకారం ఏకంగా 134 ప్రాంతాలు వరదలోనే ఉన్నాయి. గాలులు వీయడంతో చాలాప్రాంతాల్లో చెట్లు విరిగిపడ్డాయి. వరదలతో జనజీవనం స్తంభించింది. నగరవ్యాప్తంగా ప్రజల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో జీసీసీ, ఇతర విభాగాలకు చెందిన 30వేల మందిదాకా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. గాలుల తీవ్రత ఎక్కువగా ఉండటం, విడతలవారీగా వర్షం ప్రభావం చూపడంతో సహాయక చర్యలు వేగంగా సాగలేదు. వర్షంలోనూ చాలాచోట్ల శ్రమించిన దాఖలాలు ఉన్నాయి. శివారు ప్రాంతాలూ ఇదే ప్రభావానికి లోనయ్యాయి.

చెన్నై సెంట్రల్, ఎగ్మూరు స్టేషన్లతో పాటు చుట్టుపక్కల జిల్లాల్లో చాలాచోట్ల రైల్వేస్టేషన్లలోకి సైతం వరదనీరు వచ్చేసింది. పట్టాలు వరదలో ఉండటంతో చాలారైళ్లకు అంతరాయం ఏర్పడింది. నిర్ణీత సమయంకన్నా ఆలస్యంగా నడిచాయి.

చెన్నై విమానాశ్రయంలో సైతం వరద పోటెత్తింది. రన్‌వేలు వరదలో ఉండటంతో విమానాలు దిగేందుకు, ఎగిరేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. వర్షాల ఉద్ధృతి పెరగడంతో రాకపోకల్ని ఆపేస్తున్నట్లు, విమానాశ్రయాన్నే మూసేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. శనివారం మొత్తం 55 విమానాలు రద్దయినట్లు అధికారులు ప్రకటించారు.

నగరవ్యాప్తంగా రోడ్లలో రాకపోకలకు అంతరాయం ఎదురైంది. 7 సబ్‌వేలు వరదతో నిండటంతో అటుగా ట్రాఫిక్ నిషేధించారు. తీరం వెంబడి రహదారుల్లో తీవ్ర గాలులు ఉండటంతో ఈసీఆర్, ఓఎంఆర్ రహదారుల్లో వాహనాల్ని అనుమతించలేదు. జీఎస్టీ రోడ్డులో వరద ముంచెత్తింది. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయిన పరిస్థితి. చాలామంది అతికష్టం మీద తమ వాహనాల్ని ముందుకు తీసుకెళ్లాల్సి వచ్చింది.

చెన్నై నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా తీర



జిల్లాల్లో బీచ్‌ల్లోకి ఎవరూ వెళ్లకుండా నిసేదాజ్ఞలు విధించారు. అన్ని బీచ్‌ల్లోనూ గట్టి పహారా ఏర్పాటుచేశారు. మరోవైపు తీరం వెంబడి గాలులు బలంగా ఉండటంతో అటుగా ఎవరినీ వెళ్లనీయకుండా ఆయా దారుల్లో బారికేడ్లను ఏర్పాటుచేశారు. తుపాను గమనానికి దగ్గరగా ఉన్న చెన్నై, మామల్లాపురం, పుదుచ్చేరి ప్రాంతాల్లో పర్యాటక ప్రాంతాలు, ఇతర సందర్శన ప్రాంతాలు మూతకు గురయ్యాయి.

తుపాను తీరం దాటాకా కూడా వర్షం ముప్పు ఎదురయ్యే ప్రమాదముందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. డిసెంబరు 4 వరకు ప్రస్తుతం హెచ్చరికలు జారీచేశారు. ఆదివారం నుంచి సోమవారం ఉదయందాకా 3 జిల్లాలకు రెడ్ అలెర్ట్ ప్రకటించారు. విళుపురం, కళ్లకురిచ్చి, కడలూరు జిల్లాలతో పాటు పుదుచ్చేరికి సైతం ఈ హెచ్చరికలు కొనసాగుతున్నాయి. మరోవైపు 14 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌తో హెచ్చరికలు జారీచేశారు. చెన్నై నగరంతో పాటు తిరువళ్లూరు, చెంగల్పట్టు, కాంచీపురం, రాణిపేట, తిరువణ్ణామలై, ధర్మపురి, సేలం, అరియలూరు, పెరంబలూరు, తంజావూరు, తిరువారూరు, నాగపట్టిణం, మయిలాడుదురై జిల్లాలతో పాటు కారైకాల్‌కూ హెచ్చరికలు చేశారు. ఇంకో 8 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేశారు. వేలూరు, తిరుపత్తూరు, కృష్ణగిరి, నామక్కల్, తిరుచ్చి, పుదుక్కోట్టై జిల్లాలు ఇందులో ఉన్నాయి. డిసెంబరు 2వ తేదీ ఉదయం నుంచి 3వ తేదీ ఉదయందాకా.. 5 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, 7 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ ఇచ్చారు. నీలగిరి, కోయంబత్తూరు, తిరుపత్తూరు, దిండుక్కల్, ఈరోడ్ జిల్లాలో ఆరెంజ్ అలెర్ట్ పరిధిలో ఉండగా.. కృష్ణగిరి, ధర్మపురి, సేలం, నామక్కల్, కరూరు, తేని, మదురై జిల్లాలు ఎల్లో అలెర్ట్ పరిధిలో ఉన్నాయి. 3వ తేదీ ఉదయం నుంచి 4వ తేదీ ఉదయందాకా.. 6 జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను కొనసాగించారు. నీలగిరి, కోయంబత్తూరు, తిరుపత్తూరు, తేని, దిండుక్కల్, ఈరోడ్ జిల్లాలు అందులో ఉన్నాయి.

రాష్ట్రంలో ఇతర ప్రాంతాలతో పోల్చితే చెన్నై నగరం తుపాను ధాటికి తీవ్ర ప్రభావానికి లోనైంది. అత్యంత భారీ వర్షాలు నమోదయ్యాయి. శుక్రవారం ఉదయం నుంచి శనివారం సాయంత్రం దాకా చాలాచోట్ల 20 సెం.మీ. నుంచి 27 సెం.మీ. వర్షపాతం నమోదైంది.










